క్లుప్తంగా

దూబచర్లలో మార్మోగిన రామనామ స్మరణ



దూబచర్లలో ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నల్లజర్ల: అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామాలయంలో సోమవారం నిర్వహించే బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని ఆదివారం ఉదయం దూబచర్ల గ్రామంలో ఉత్సవ విగ్రహాలతో విజయోత్సవ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు ఆద్యంతం భక్తిభావంతో, రామ నామ స్మరణతో మార్మోగింది. గ్రామంలోని అన్ని దేవాలయాల కమిటీలతో పాటు విశ్వ హిందూ పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ భక్తుల ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. తొలుత రామాలయం వద్ద ఉప్పల పాటి మాధవరావు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో దాదాపు 800 మందితో నిర్వహించిన ఊరేగింపు రామనామంతో మార్మోగింది. భక్తులు హారతులిచ్చి ఈ ఊరేగింపునకు స్వాగతం పలికారు.

రావిమెట్లలో అక్షతల పంపిణీ



రావిమెట్లలో జరిగిన శ్రీరామ అక్షతల పంపిణీ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నిడదవోలు రూరల్: అయోధ్యలో సోమవారం నిర్వహించే బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని మండలంలోని రావిమెట్ల–శంకరాపురం గ్రామంలో శ్రీరామ రక్షిత అక్షతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సోమవారం స్థానిక రామాలయం వద్ద రామ భక్తులతో కలిసి భజనలు, రామకీర్తలను నిర్వహిస్తామన్నారు. అనంతరం భారీ సమారాధన జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కాల్దారి శ్రీను, ఉప్పులూరి రామకృష్ణ, అంబటి శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

మోకాళ్లపై వెళ్లి నిర్మలగిరి మేరీమాత మొక్కు చెల్లింపు

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గంలో మంత్రి తానేటి వనితను, కొవ్వూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావును రాబోవు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మలగిరి పుణ్యక్షేత్రంలో ఏఎంసీ డైరెక్టర్ సాలి వేణు ఆదివారం మోకాళ్లపై క్రీస్తు ఆలయానికి మెట్లదారిలో వెళ్లారు. మేరీమాత మండపంలో పూజలు నిర్వహించారు. 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు.

పేకాడుతున్న 10 మంది అరెస్టు

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను, సూర్యారావుపాలెం గ్రామాల్లో పేకాడుతున్న 10 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వి.అప్పలరాజు ఆదివారం తెలిపారు. సూర్యారావుపాలెంలో అరెస్టు చేసిన నలుగురు వ్యక్తుల వద్ద రూ.14,150 నగదు, రెండు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే వేలివెన్ను గ్రామంలో అరెస్టు చేసిన ఆరుగురు వ్యక్తుల వద్ద రూ.27,100 నగదు, ఆరు సెల్‌ఫోన్లు, ఐదు బైక్‌లు స్వాధీనపరుచుకున్నామని ఎస్సై వివరించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

నిడదవోలు రూరల్: మండలంలోని కోరుమామిడి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రాజులపాటి సోమరాజు అనే వ్యక్తిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 10 మద్యం క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చెప్పారు.

కోడిపందేలు నిర్వహిస్తున్న ముగ్గురు..

మండలంలోని రావిమెట్ల గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆదివారం అరెస్ట్ చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ తెలిపారు. నిందితుల వద్ద రూ.2,050 నగదుతో పాటు రెండు పందెంకోళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై పేర్కొన్నారు.

మండలానికి చేరిన 25 వేల డస్ట్ బిన్లు

తాళ్లపూడి: స్వచ్ఛభారత్ మిషన్ అమలులో భాగంగా ప్రతి ఇంటికీ తడి చెత్త, పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ డస్ట్ బిన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో టీబీ వెంకటరమణ తెలిపారు.ఇందుకోసం మండలంలోని 15 సచివాలయాలకు 25 వేల ప్లాస్టిక్ డస్ట్ బిన్లు శనివారం మండలానికి వచ్చాయని ఆయన చెప్పారు. ప్రతి ఇంటిలోనూ ఇక పై తడి చెత్త పొడి చెత్త విడివిడిగా ప్రభుత్వం అందించే ప్లాస్టిక్ డస్ట్ బిన్లలో మాత్రమే వేయాల్సి ఉంటుందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పంపిణీ కార్యక్రమాలు త్వరలో చేపడతామని ఎంపీడీవో వివరించారు.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక ఆసరా

- డ్వాక్రా మహిళలకు నాలుగో విడత రుణమాఫీ
- ఈనెల 23న సొమ్ము జమ చేయనున్న ప్రభుత్వం
- నియోజకవర్గంలో 48,149 మందికి లబ్ధి

నిడదవోలు రూరల్: అక్కచెల్లెమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆర్థికంగా ఆసరా కల్పిస్తూ వారి కుటుంబాల ఉన్నతికి తోడ్పాటు అందిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల్లో ఒకటైన వైఎస్సార్ ఆసరా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఇప్పటికే మూడు విడతల్లో అక్కచెల్లెమ్మలకు ఆసరా సొమ్మును అందించారు. ఇక నాలుగో విడత సొమ్మును అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. 2019 ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల నాటికి డ్వాక్రా ఖాతాలో ఎంత అప్పు ఉందో వాటిని నాలుగు విడతలుగా అందిస్తున్నారు. ఈనెల 23న నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సొమ్మును డ్వాక్రా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని కొనసాగించడంతో ఎంతో ఆనందంగా ఉందని డ్వాక్రా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా..

తన పాదయాత్రలో మహిళల కష్టాలు, ఆర్థిక ఇబ్బందులను వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లారా చూశారు. తాము అధికారంలోకి వస్తే సక్రమంగా రుణాలు చెల్లించిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు నాలుగు విడతల్లో తిరిగి ఆ మొత్తాన్ని జమ చేస్తామని హామీ ఇచ్చారు. కోవిడ్ కష్టకాలం, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీ కోసం మూడు విడతలుగా ఆసరా సొమ్ము అందించారు. జీవనోపాధి పెంచేలా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణతో పాటు వ్యాపార రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నారు. రుణ బకాయిలు మాఫీ చేయడం ద్వారా డ్వాక్రా మహిళలకు ఆర్థిక ఉపశమనం కలిగించారు. ఇది వారి వ్యాపారాల అభివృద్ధికి అండ అవుతోంది. మహిళల జీవనోపాధి మెరుగుపరచడమే లక్ష్యంగా నిడదవోలులో డ్వాక్రా సభ్యుల సహకారంతో చేయూత మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేసి లాభాలను ఆర్జిస్తున్నారు.



నిడదవోలులో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, నాయకులు (ఫైల్)

నిడదవోలు నియోజకవర్గంలో వైఎస్సార్ ఆసరా పథకం వివరాలు

మండలం	డ్వాక్రా సంఘాలు	డ్వాక్రా మహిళలు	మొత్తం లబ్ధి (రూ. కోట్లలో)
నిడదవోలు	545	5543	17.08
నిడదవోలు మండలం	1438	14331	48.09
పెరవలి	1531	15285	74.87
ఉండ్రాజవరం	1306	12990	45.53



నిడదవోలులో డ్వాక్రా సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్

నియోజకవర్గంలో 4,820 గ్రూపులు

నిడదవోలు నియోజకవర్గంలో నాలుగేళ్లకు గాను 4,820 పొదుపు సంఘాలు ఉండగా 48,149 మంది మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. వారికి రూ.185.57 కోట్ల మేర లబ్ధి చేకూరుతోంది. మూడో విడతగా నిడదవోలు పట్టణంలోని 546 డ్వాక్రా సంఘాలకు రూ.4.27 కోట్లు, మండలంలో 1438 సంఘాలకు రూ.12.02 కోట్లు, పెరవలి మండలంలో 1531 సంఘాలకు రూ.18.64 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 1306 సంఘాలకు 11.38 కోట్లు అందుతున్నాయి.

జగనన్న మాట నిలబెట్టుకున్నారు



నవరత్నాల్లోని అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ చేస్తామని చెప్పి నమ్మించి మోసగించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం జగనన్న చెప్పిన మాటకు కట్టుబడి నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తుండడం సంతోషంగా ఉంది.

– కాలాబత్తుల సుజాత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, పందలపర్రు

ఆర్థికంగా భరోసా



మా దుర్గా గ్రూపు సభ్యులంతా రూ.7.50 లక్షల డ్వాక్రా రుణం తీసుకున్నాం. 2019 ఎన్నికల నాటికి రూ.7.25 లక్షల అప్పు ఉండేది. వైఎస్సార్ ఆసరా పథకం మహిళల పాలిట వరం అయ్యింది. ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగనన్న నాలుగు విడతల్లో పూర్తి రుణమాఫీ చేయడం ఆనందంగా ఉంది. విడతల వారీగా మా ఖాతాలో రూ.7.25 లక్షలు జమ చేస్తూ వస్తున్నారు. అప్పు తీసుకుని జీడిపప్పు వ్యాపారం చేస్తున్న మాకు ఆర్థికంగా భరోసా కలిగింది.

– కామిశెట్టి రత్నకుమారి, డ్వాక్రా సభ్యురాలు, తాడిమళ్ల

మహిళలకు ఎంతో మేలు



వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలతో మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు సీఎం జగన్ మంచి అవకాశం కల్పించారు. నిడదవోలులో డ్వాక్రా సభ్యులంతా కలిసి చేయూత మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళల ఖాతాల్లో నేరుగా రుణమాఫీ సొమ్ములు వేయడంతో ఆ కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి.

– జి.శ్రీనివాస్‌నాయుడు, ఎమ్మెల్యే, నిడదవోలు

23న కేంద్ర సహాయమంత్రి బఘేల్ పర్యటన



కేంద్ర సహాయమంత్రి ఎస్పీ సింగ్ బఘేల్

నిడదవోలు రూరల్: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మండలంలోని సమిశ్రగూడెంలో ఈ నెల 23న పర్యటిస్తారని ఎంపీడీఓ పి.శామ్యూల్ ఆదివారం తెలిపారు. సమిశ్రగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం 1 గంటకు జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్రకు ముఖ్య అతిథిగా ఎస్పీ సింగ్ బఘేల్ హాజరవుతారన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి కేంద్ర సహాయ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీడీఓ సూచించారు.

ఓటు హక్కుపై 31 వరకూ అవగాహన

తాళ్లపూడి: ఓటు హక్కు , ఓటు విలువ (స్వీప్)పై ఈ నెల 31 వరకూ కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పిస్తామని నియోజకవర్గ స్వీప్ కో–ఆర్డినేటర్, ఏఎస్‌వో జె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న అన్ని ఫ్యాక్టరీల వద్ద, 23న సినిమా హాల్స్ వద్ద, 24న హాస్పిటల్స్ వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మెయిన్ రోడ్డులో ర్యాలీ, 29న పోస్టాఫీసుల వద్ద, 30న బస్టాండ్ కూడళ్లలో, 31న ఎస్సీ, ఎస్టీ, ముస్లిం నివాసాల వద్ద వారికి ఓటు హక్కు గురించి, ఓటు విలువ గురించి అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని వర్గాల వారూ తమతో సంప్రదించాలని కోరారు.

పేదలకు ఆహార పొట్లాల పంపిణీ

నిడదవోలు: సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాయపేట రామాలయం వద్ద పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బిర్రె పార్వతి, గొన్నాబత్తుల రామారావు, బిర్రే రామకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి వనితతో వైఎస్సార్ సీపీ నేతల భేటీ



మంత్రి తానేటి వనితతో వైఎస్సార్ సీపీ నల్లజర్ల నాయకులు



మంత్రి వనితను మర్యాద పూర్వకంగా కలిసిన పార్టీ దేవరపల్లి మండల నాయకులు



మంత్రి వనితతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ద్వారకా తిరుమల మండల నాయకులు

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన హోం మంత్రి తానేటి వనితను ఆ పార్టీ నల్లజర్ల నాయకులు తాడేపల్లిగూడెంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. త్వరలోనే తమ మండలంలో పర్యటించాలని వారంతా ఆమెను కోరారు. ఈనెల 25 తర్వాత అన్ని మండలాల్లో పర్యటిస్తానని వనిత వెల్లడించినట్టు నాయకులు చెప్పారు. మండలంలో వివిధ అంశాలపై వారితో చర్చించినట్టు వైఎస్సార్ సీపీ నల్లజర్ల నాయకులు విలేకరులకు తెలిపారు. వనితను కలిసిన వారిలో వెల్లంకి వెంకట సుబ్రహ్మణ్యం, రాయుడు విజయకుమార్, వల్లూరి శేషగిరిరావు, అప్పసాని నారాయుడు, మూతిన వీర్రాజు, జెడ్పీటీసీ భర్త, న్యాయవాది ముప్పిడి వెంకటరత్నం, కండెపు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

దేవరపల్లి మండలం నుంచి..

దేవరపల్లి: రాష్ట్ర హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనితను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఆ పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వారంతా ఆదివారం తాడేపల్లిగూడెంలోని ఆమె స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి సూర్యనారాయణ, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షుడు అనిశెట్టి సూర్యచంద్రరావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గడా రాంబాబు, పార్టీ మహిళా విభాగం మండల శాఖ అధ్యక్షురాలు కడలి హైమావతి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ద్వారకా తిరుమల మండలం నుంచి..

ద్వారకాతిరుమల: హోం శాఖ మంత్రి తానేటి వనితను పలువురు వైఎస్సార్ సీపీ ద్వారకాతిరుమల మండల నాయకులు ఆదివారం తాడేపల్లిగూడెంలోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్ ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి, ద్వారకాతిరుమలకు రావాలని ఆహ్వానం పలికారు. అలాగే పార్టీ నాయకులు చెన్నూరి రామకృష్ణ, పొనమాల ఉమామహేశ్వరరావు, రామాయణం నాగాచారి, యేసు, చిలుకూరి చంద్రం తదితరులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పరిస్థితులను మంత్రి వనితకు ప్రతాపనేని వాసు వివరించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

- 25న కొవ్వూరు, గోపాలపురాల్లో అభ్యర్థుల పరిచయ కార్యక్రమం
- హాజరుకానున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ మిధున్‌రెడ్డి
- అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించాలి
- విలేకరుల సమావేశంలో పార్టీ 'కొవ్వూరు' ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు

కొవ్వూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొవ్వూరు నుంచి తనను, గోపాలపురం నుంచి తానేటి వనితను గెలిపించుకోవడంతో పాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలారి వెంకట్రావు సూచించారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ స్వగృహం వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తలారి మాట్లాడారు. శివరామకృష్ణ, కొవ్వూరు మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రావు మాట్లాడుతూ సర్వేల ఆధారంగా గెలుపు అవకాశాలను అంచనా వేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గోపాలపురం నుంచి తనను కొవ్వూరును, ఇక్కడి నుంచి తానేటి వనితను గోపాలపురం పంపించారన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయానికి పార్టీ శ్రేణులంతా కట్టుబడి పని చేయాలని కోరారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా పేదలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే అన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలోని అన్ని వర్గాలను కలుపుకుని అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళతానన్నారు. పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి సారథ్యంలో ఈ నెల 25న కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల్లో అభ్యర్థుల పరిచయ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులకు మిధున్‌రెడ్డి దిశా నిర్దేశం చేస్తారని తలారి చెప్పారు. రెండు నియోజకవర్గాల్లోనూ వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. కొవ్వూరులో నిర్వహించే సమావేశానికి మిధున్‌రెడ్డితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రెండు నియోజకవర్గాల సమన్వయకర్తలు రాజీవ్ కృష్ణ, గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ) హోం మంత్రి తానేటి వనిత హాజర వుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఈ సమావేశాలకు హాజరు కావాలని కోరారు.

మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కోడూరి పార్వతీ కుమారి, చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైస్ చైర్‌పర్సన్‌లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీదేవి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, జెడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, చాగల్లు ఎంపీపీ మట్టా వీరాస్వామి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంధం శేషసాయి, శ్రీరామ సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, నాయకులు ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, ముదునూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' మండల స్థాయి విజేతలు వీరే

దేవరపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిలో క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. స్థానిక ఏఎస్ఆర్ జెడ్పీ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన మండల స్థాయి మహిళా క్రికెట్, పురుషుల క్రికెట్, వాలీబాల్ పోటీల్లో దేవరపల్లి–1, కురుకూరు గ్రామ సచివాలయం, లక్ష్మీపురం గ్రామ సచివాలయం క్రీడాకారులు విజయ పతాకం ఎగురవేశారు. శనివారం నిర్వహించిన మహిళల క్రికెట్ ఫైనల్స్‌లో దేవరపల్లి గ్రామ సచివాలయం–1 జట్టు విజయం సాధించింది. పురుషుల క్రికెట్ ఫైనల్స్‌లో కురుకూరు గ్రామ సచివాలయం విజేతగా నిలిచింది. ఇక వాలీబాల్ పోటీలో లక్ష్మీపురం గ్రామ సచివాలయం విజయం సాధించింది. మండల స్థాయిలో విజయం సాధించిన జట్లు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్టు హైస్కూల్ పీడీ నాగరాజు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో ఆడే క్రీడాకారులకు ఎంపీడీఓ కృష్ణంరాజు, కార్యదర్శి ఎస్. రవికిషోర్ క్రికెట్ కిట్లు, వాలీబాల్స్ అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నిడదవోలు: నిడదవోలు మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయీస్–2024 వార్షిక క్యాలెండర్‌ను తహసీల్దారు ఎం.గంగరాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టెక్కెం నాగేశ్వరరావు, ఈ.కృష్ణంరాజు, ఆర్. శ్రీనివాసరావు, వీఆర్వో ప్రభాకరరావు, జి. దేవరాజు, జి. కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌కృష్ణ పుట్టిన రోజు వేడుకలు



మల్లవరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు అందించిన ఎంపీపీ మట్టా వీరాస్వామి, నాయకులు



కొవ్వూరులోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

చాగల్లు: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు) ఎస్.రాజీవ్‌కృష్ణ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక లయన్స్ వృద్ధాశ్రమం, మల్లవరంలోని మహాత్మా గాంధీ వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఆస్పత్రిలోని రోగులకు కూడా పండ్లు అందించారు. హైదరాబాద్‌లో ఉన్న రాజీవ్‌కృష్ణకు ఫోన్‌లో పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, మాజీ సర్పంచ్ లకంసాని సూర్యప్రకాశరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు లకంసాని రామకృష్ణ, బండి అశోక్‌బాబు, గుమ్మడి శైలేంద్రరావు, ఎల్లే రాంబాబు, భట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎస్.రాజీవ్‌కృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం కొవ్వూరులో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక వాత్సల్య వృద్ధాశ్రమంలో వెంకట్రావు కేక్ కట్ చేసి, వృద్ధులకు స్వీట్లు పంచారు. అనంతరం పార్టీ నాయకులు సమకూర్చిన దుప్పట్లు, దుస్తులను వెంకట్రావు వృద్ధులకు పంపిణీ చేశారు. మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, చాగల్లు ఎంపీపీ మట్టా వీరస్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొవ్వూరులో 'తలారి' సర్వ మత ప్రార్థనలు



కొవ్వూరమ్మ గుడిలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదివారం కొవ్వూరులో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని పలు ఆలయాలు, చర్చి, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా మెరకవీధి వినాయకుడి గుడిలో పూజలు చేశారు. అనంతరం సంస్కృత పాఠశాల ప్రాంగణంలోని గోష్పాదేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తర్వాత జామియా మసీదులో ఇమామ్ నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్‌లోని, మెరక వీధిలోని అంబేడ్కర్ విగ్రహాలకు, వాటర్ ట్యాంకు జంక్షన్ వద్ద గల మహానేత వైఎస్సార్, కాపు ఉద్యమ నేత వంగవీటి మోహన్ రంగా, దళిత బాంధవుడు బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. క్రిస్టియన్ పేటలోని లూథరన్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో వెంకట్రావు పాల్గొన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, చాగల్లు ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, పార్టీ మండల మాజీ కన్వీనర్ ముళ్లపూడి కాశీవిశ్వనాథ్, పశివేదల సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి సోమరాజు, రామా సొసైటీ మాజీ అధ్యక్షుడు కంఠమణి రమేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, దొమ్మేరు సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరాజు, మాజీ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు బత్తి నాగరాజు, గాడి శరత్‌రాజ్ కుమార్, పశివేదల ఎల్ఏసీఎస్ అధ్యక్షుడు మారిన రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు పాల్గొన్నారు.